ప్రజాశక్తి
బుధవారం 21 డిసెంబర్ 2022 5
శ్రీ సత్యసాయి

బహిరంగ సభకు హాజరైన కార్మికులు

కార్మికుల పోరాట నినాదం చైతన్య భరితం అయ్యింది. వేలాది మందితో ఎర్రదండుగా సాగిన ప్రదర్శన అనంతపురాన్ని అరుణారుణం చేసింది. ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ 14వ రాష్ట్ర మహాసభల సందర్భంగా మంగళవారం నాడు ఎర్రజెండాల ప్రదర్శనతో అనంతపురం నగరం ఎరుపెక్కింది. మహాసభల్లో పాల్గొనేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి తరలొచ్చిన కార్మికుల మహా ప్రదర్శన ఉత్సాహభరితంగా సాగింది. కార్మికుల కోలాహలం... ఎర్ర జెండా రెపరెపల సోయగం నడుమ మహాప్రదర్శన సాగింది. కార్మికుల హక్కులను కాలరాసే పాలకుల నియంతృత్వ పోకడలు నశించాలంటూ ప్రదర్శనలో నినదించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై బహిరంగ సభలో నాయకులు చేసిన ప్రసంగాలు కార్మికుల్లో పోరాట స్ఫూర్తిని నింపాయి.

పోరాట నినాదం...చైతన్య భరితం...!

◆ 'అనంత'లో ప్రారంభమైన 'ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలు

◆ నగరంలో భారీ ర్యాలీ, బహిరంగ సభ

◆ రాష్ట్రం నలుమూలల నుంచి తరలొచ్చిన కార్మికులు

◆ కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టిన నాయకులు

◆ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై ఆగ్రహం

◆ పోరాట స్ఫూర్తిని నింపిన నాయకుల ప్రసంగాలు

మతసామరస్యం చాటే విధంగా ప్రదర్శన

ర్యాలీ ముందు డప్పు వాయిద్యాలు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ 14వ రాష్ట్ర మహాసభ సందర్భంగా అనంతపురం నగరంలో మున్సిపల్ వర్కర్స్ ప్రదర్శన చేపట్టారు. వేలాదిగా తరలివచ్చిన కార్మికులు ఎర్రజెండాలను చేతబట్టి నగర వీధుల్లో కదం తొక్కారు. కృష్ణకళామందిరం నుంచి టవర్‌క్లాక్ సప్తగిరి సర్కిల్ మీదుగా నగర పాలక సంస్థ కార్యాలయం వరకు ఈ ప్రదర్శన సాగింది. డప్పుల మోతలతోపాటు, ప్రదర్శన ముందు భాగంలో మత సామరస్యం చాటే విధంగా మూడు రంగులతో ముగ్గురు వ్యక్తులు ఎరుపు, తెలుపు, పసుపు దస్తులు ధరించారు. వారికి అటూఇటు అల్లూరి సీతరామరాజు, ఝూన్సీ లక్ష్మీబాయి, అంబేద్కర్ వేషధారణలోనున్న ఉన్నవారు నడిచారు. వారి వెనుకభాగంలో సిఐటియు ముఖ్య నేతలంతా ప్రదర్శనగా ముందుకు కదిలారు. ప్రదర్శన మధ్యలో పలు కూడళ్లలో మెడికల్ రెప్స్, ఎపి పంచాయతీ వర్కర్స్ యూనియన్, మధ్యాహ్న భోజన కార్మికులు పుష్పగుచ్ఛాలిచ్చి ర్యాలీకి స్వాగతం పలికారు. ఎర్ర జెండాలు చేతబట్టిన కార్మికులు అనంతపురం నగర పాలక సంస్థ ఎదురుగా ఏర్పాటు చేసిన బహిరంగ సభ వద్దకు చేరుకున్నారు. మూడు రోజులపాటు జరుగనున్న మహాసభలు బహిరంగ సభతో ప్రారంభం అయ్యాయి. కార్పొరేషన్ కార్యాలయం ఎదురుగా మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సుబ్బారావు అధ్యక్షతన నిర్వహించిన సభలో పలువురు రాష్ట్ర నాయకులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప, సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధన కార్యదర్శులు ఎం.నాగమణి, ఎస్.నాగేంద్రకుమార్, సిఐటియు జిల్లా నాయకులు ఆర్‌వి.నాయుడు, గోపాల్, ముర్తుజా, వెంకటనారాయణ, వి.రామిరెడ్డి, మున్సిపల్ కార్మికుల యూనియన్ నాయకులు వెంకటరెడ్డి, సామ్రాజ్యం, జ్యోతిబసు, నాగేంద్ర, సోమయ్య, సుబ్బలక్ష్మి, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శకుంతల, రామాదేవి, గ్రామ పంచాయతీ ఉద్యోగులు యూనియన్ జిల్లా కార్యదర్శి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమం పట్టని ప్రభుత్వాలు...
సిహెచ్.నర్సింగరావు, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు.

సమాజానికి సేవ అందిస్తున్న కార్మికుల సంక్షేమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించడం దుర్మార్గమని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నర్సింగరావు తెలిపారు. ఎవరి దయాదాక్షిణ్యాలు కార్మికులకు అవసరం లేదని, హక్కులు అమలు చేస్తే చాలన్నారు. మోదీ ప్రభుత్వం లేబర్ కోడ్‌లు తీసుకొచ్చి కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తోందన్నారు. దీనిని ప్రతఘటించాల్సిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మోదీకి మొకరిల్లడం సిగ్గుచేటన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రయివేటీకరించే కుట్రలు చేస్తుంటే కార్మిక వర్గం ఐక్యంగా పోరాడుతూ అడ్డుకుంటోందన్నారు. జనవరి 2,3,4 తేదీల్లో భీమవరంలో సిఐటియు రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నామని, ఇందులో భవిష్యత్ పోరాట కార్యచరణ రూపొందిస్తామన్నారు. ప్రభుత్వ మెడలు వంచైనా కార్మికుల హక్కులు కాపాడుకుంటామన్నారు.

అంబేద్కర్... అల్లూరి వేషధారణలో..

పాదాలు కడిగి వదిలేశారు..!
సుబ్బారావు, మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు.

మనిషి పుట్టినప్పటి నుంచి చనిపోయే వరకు వారికి మున్సిపల్ కార్మికులు సేవలు అందిస్తూనే ఉంటారని అలాంటి కార్మికుల జీవితాలు దుర్భరంగా మారాయనిమున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సుబ్బారావు తెలిపారు. కార్మికులకు వ్యతిరేకంగా పని చేసిన చంద్రబాబును సాగనంపితే పొడిచేస్తానంటూ నమ్మబలికి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్‌హన్‌రెడ్డి చేసిందేమీ లేదని విమర్శించారు. కష్టజీవులకు అండగా సిఐటియు నిరంతరం కొనసాగిస్తున్న పోరాటాలతోనే హక్కులు సాధించుకోగలిగామన్నారు. కరోనా కాలంలో సేవలు అందించిన కార్మికులను మోదీ పాదాలు కడిగి పొగిడి, ఆ తరువాత వదిలేశాడన్నారు. హక్కులు అమలు చేయకుండా వాటిని కాలరాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మాట తప్పిన జగన్మోహన్‌రెడ్డి...
ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైఎస్.జగన్మోహన్‌రెడ్డి కార్మికులకు అనేక హామీలిచ్చి అధికారంలోకి రాగానే వాటిని పట్టించుకోకుండా మాట తప్పారనిమున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమా మహేశ్వరరావు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులను రెగ్యులరైజేషన్ చేస్తామని ఆప్కాస్ ఇచ్చి ఉద్ధరించారనడం అన్యాయంగా ఉందన్నారు. కార్మికులను ఆప్కాస్‌లో చేర్చడం ద్వారా ప్రభుత్వ సంక్షేమాలు రద్దు చేశారన్నారు. ఉద్యోగులుగా పరగణిస్తున్నారు తప్పా, సౌకర్యాలు అమలు చేయడం లేదన్నారు. కరోనా కాలంలో మున్సిపల్ కార్మికులు మరణిస్తే రూ.50 లక్షలు ఇన్సూరెన్స్ ఇస్తామని హామీ ఇచ్చి ఒక్క రూపాయి కూడా ఇచ్చింది లేదన్నారు. లేబర్ కోడ్‌లు తెచ్చి కార్మికుల హక్కులను హరిస్తున్న మోదీని నిలదీసే దమ్ము జగన్ ఉందా అంటూ ప్రశ్నించారు. కార్మికులు, శ్రామికులు ఏకమై మోదీని గంగలో కలిపే రోజులు దగ్గరపడ్డాయని తెలిపారు.

సిఐటియు జెండాతో చిన్నారి ప్రదర్శన

పెట్టుబడిదారులకే అచ్చేదిన్...
ధనలక్ష్మి, శ్రామిక మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్.

అచ్చేదిన్ తెస్తామన్న మోదీ పెట్టుబడీదారులకు మాత్రమే అచ్చేదిన్ తెచ్చారనిశ్రామిక మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ ధనలక్ష్మి పేర్కొన్నారు. మోడీ 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోసం చేశాడన్నారు. మోదీకి దేశంలో కరోనా వచ్చినప్పుడు, జగన్‌కు రాష్ట్రంలో ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే కార్మికులు గుర్తుకు వస్తారా.? అంటూ ప్రశ్నించారు. మున్సిపల్ కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజేషన్ చేసేంత వరకు పోరాటం చేస్తామన్నారు.

ఎగవేతదారులకు రాయితీలా..?
జి.ఓబులు, సిఐటియు రాష్ట్ర నాయకులు

మోదీ ప్రభుత్వం రూ.లక్ష కోట్లు బ్యాంకు రుణం ఎగవేత దారులకు రాయితీలు ఇస్తూ కార్మికులకు కనీస వేతనాలు అమలు ఇవ్వకపోవడం ఏమిటని సిఐటియు రాష్ట్ర నాయకులు జి.ఓబులు ప్రశ్నించారు. కార్మికులు శ్రమిస్తుండటంతోనే ప్రభుత్వాలు, ప్రజలు బాగున్నారని తెలిపారు. దుర్గంధాలను తొలగించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడంతోనే ప్రజలందరూ జీవనాన్ని సాగిస్తున్నారని గుర్తు చేశారు. అలాంటి వారి సంక్షేమానికి కృషి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. సిఐటియు నీడలో కార్మికుల హక్కులు రక్షింపబడతాయని అందరూ కలిసికట్టుగా పోరాడి హక్కులు సాధించుకుందామన్నారు.

సుబ్బారావు

సిహెచ్.నర్సింగరావు

ఉమామహేశ్వరరావు

ధనలక్ష్మి

జి.ఓబులు

ఆదర్శనీయుడు అంబేద్కర్

◆ సమసమాజ స్థాపన, దేశాభివృద్ధికి కృషి

◆ నృత్యరూపకంతో అంబేద్కర్ జీవితావిష్కరణ

◆ కళ్లకు కట్టినట్లు నాటక ప్రదర్శన

◆ ఆధ్యంతం ఆసక్తిగా తిలకించిన వీక్షకులు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

సమాజహితం కోసం పని చేసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆదర్శనీయుడని పలువురు వక్తలు కొనియాడారు. ఐద్వా, ఎస్‌ఎఫ్‌ఐ, కెవిపిఎస్, మున్సిపల్ వర్కర్సు యూనియన్ సంయుక్త ఆధ్వర్యంలో 'సాంస్కృతిక బహుజన ఉత్సవాలు' అనంతపురం లలిత కళాపరిషత్‌లో జరుగుతున్నాయి. రెండవ రోజు మంగళవారం నాడు 'సంఘం శరణం గచ్ఛామి' పేరుతో అంబేద్కర్ జీవిత చరిత్రను నృత్యరూపక ప్రదర్శన సాగింది. అంబేద్కర్ చిన్న తనంలో విద్యను అభ్యసించే సమయంలో ఏ రకంగా వివక్షకు గురయ్యాడు.. విద్యాభ్యాసం ఏ రకంగా సాగింది... ఉన్నత విద్య కోసం ఏ రకమైన ఇబ్బందులను ఎదుర్కొన్నారన్న అంశాలను ఈ ప్రదర్శనలో కళ్లకు కట్టినట్టు చూపించారు. మనుధర్మాన్ని అగ్నికి ఆహుతి చేయడం, నాసిక్ కాలారామ్ ఆలయ ప్రవేశానికి జరిగిన ఘటన దృశ్యాలను ఈ ప్రదర్శనలో చూపించారు. కమ్యూనల్ అవార్డుకు వ్యతిరేకంగా గాంధీజీ జైల్లో నిరాహార దీక్ష చేస్తున్న సమయంలో ఆయన ఎదుర్కొన్న మానసిక ఒత్తడి తదితర అంశాలను నాటక ప్రదర్శనలో చూపించారు. ఈ నాటకం సాగుతున్నంత సేపు విద్యార్థులు ఆసక్తిగా, ఎంతో ఉత్సాహంగా కేరింతలు కొట్టారు. ఈ నాటక ప్రదర్శన అనంతరం ఈ కార్యక్రమానికి చూడటానికి వచ్చిన వారందరూ ఎంతో బాగుందని, అంబేద్కర్ జీవిత చరిత్రను, ఆయన పోరాటాన్ని కళ్లకు కట్టినట్టు చూపించారంటూ ప్రశంసలు కురిపించారు.

అంబేద్కర్ జీవితాన్ని అందరూ తెలుసుకోవాలి

అంతకు మునుపు జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పలువురు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ అంబేద్కర్ జీవిత చరిత్రను ప్రతి ఒక్క విద్యార్థి తెలుసుకోవాల్సిన అవసరముందన్నారు. చిన్న తనం నుంచే ఆయన ఎదుర్కొన వివక్ష, ఆ తరువాత మహెూన్నతమైన వ్యక్తిగా ఏది దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన వ్యక్తి అని కొనియాడారు. మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలు పెరిగిన ఈ సమయంలోనున్న విద్యార్థులకు ఆనాటి పరిస్థితులు ఏ విధంగా ఉండేవన్నది తెలుసుకోవాల్సిన అవసరముందన్నారు. ఆనాడున్న అనేక రుగ్మతలపై పోరాటం సాగించి ఎదగడమే కాకుండా దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహెూన్నతమైన వ్యక్తి అంబేద్కర్ అన్నారు. ఈ విషయాలు నేటి తరానికి అందించేందుకు ఇటువంటి ప్రదర్శనలు మరిన్ని అవసరమన్నారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ హనుమంతప్ప, డీఎస్పీ ఎ.శ్రీనివాసులు, బ్యాంకు ఉద్యోగ సంఘం నాయకులు కృష్ణమూర్తి, ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ కార్యదర్శి ఉమామహేశ్వరరావు, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ధనలక్ష్మి, ఐద్వా రాష్ట్ర నాయకులు సావిత్రి, కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు నివాళి అర్పిస్తున్న జెడ్పీ ఛైర్మన్.. ప్రజాసంఘాల నాయకులు

'సంఘం శరణం గచ్ఛామి' అంశంలో భాగంగా అంబేద్కర్ జీవిత చరిత్ర నృత్యరూపక ప్రదర్శనలోని దృశ్యాలు..

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉద్యమ నాయకులను ఆదరించండి

సమావేశంలో మాట్లాడుతున్న ఇంతియాజ్

ప్రజాశక్తి కదిరి టౌన్

ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉద్యమ నాయకులకు ఆదరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని ఎన్జీవో హోంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికలపై సమన్వయ సమావేశం నిర్వహించారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న పోతుల నాగరాజు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న కత్తి నరసింహారెడ్డి ఈ సమావేశానికి హాజరయ్యారు. వీరిని ఎమ్మెల్సీ ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపిద్దామని సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్సీ అభ్యర్థులు కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజు మాట్లాడుతూ కేంద్రంచ రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో దోచుకోవడం దాచుకోవడమేనని పరమాధిగా పనిచేస్తున్నాయని విమర్శించారు. ప్రస్తుత పరిస్థితులలో దోపిడీని ప్రశ్నించాలన్న నిలదీయాలన్న ఉద్యమ నాయకులను చట్టసభలకు పంపాల్సిన అవసరం ఉందన్నారు. స్వార్థపూరిత నాయకులు మతాల కులాల పేరుతో ప్రజలను విభజించి ప్రజల మధ్య విబేధాలు సృష్టిస్తున్నారని విమర్శించారు. తప్పుడు వాగ్దానాలతో అధికారం చేపట్టి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. ఉద్యమ నాయకులు కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజుకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రథమ ప్రాధాన్యత ఇవ్వడానికి కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వివి రమణ, జిల్లా కార్యదర్శి బడా సుబ్బిరెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి ఇఎస్ వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు జిఎల్ నరసింహులు, సాంబశివ, ఎస్‌ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబ్జాన్, జగన్మోహన్, మాజీ ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, ఎఐటియుసి ఇసాక్, ఎఐకెఎస్ హనుమంత్ రెడ్డి, జీవీ రమణ, ఎఐవైఎఫ్ బిల్లుకుల్లాయప్ప, సాహితీసంస్థ కుమార్ స్వామి రెడ్డి, అంగన్వాడీసంఘం మాబున్నీసా తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలి

హిందూపురం : మాండూస్ తూఫాను వల్ల పంట నష్ట పోయిన రైతులకు ఎకరాకు రూ.1.50లక్షలు నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షులు కాటమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తుఫాను వల్ల నష్టం జరిగిన మండలంలోని కొట్నూరు వద్ద పంటపొలాలను నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొట్నూరు చలపతి, గోవిందరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థినులకు రక్తపరీక్షలు

ఓబుల దేవర చెరువు : స్థానిక మండల పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రక్తపరీక్షలను మంగళవారం నిర్వహించారు. విద్యార్థినుల బరువు, హిమోగ్లోబిన్ పరీక్షలను నిర్వహించారు. హిమోగ్లోబిన్ తక్కువ ఉన్న వారికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ నరసయ్య, డిపిఎం రామమోహన్, ఎపిఎం రమణప్ప, సిసిలు, హెల్త్, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

వేలంపాటను అడ్డుకున్న ప్రజాసంఘాలు

తలుపుల : మండలంలోని గంజివారిపల్లి ఓబులేశ్వర స్వామి ఆలయ భూములు కౌలు వేలం పాటను వివిధ ప్రజాసంఘాల, వామపక్షపార్టీల నాయకులు అడ్డుకున్నారు. వేలం పాటను ఆపి దళితులకు న్యాయం చేయాలంటూ వారు నిరసన కార్యక్రమం చేపట్టారు. దళితులకు న్యాయం జరిగేంతవరకు పోరాడుతామన్నారు. ఈ సందర్భంగా దళితులు మాట్లాడుతూ 46 మంది దళితులు గత 23 సంవత్సరాలుగా భూములు సాగు చేసుకుంటున్నామని ఎండోమెంట్ అధికారులకు వివరించారు. ఉన్నఫలంగా ఆ భూములు వేలం వేస్తే తామందరం ప్రాణ త్యాగానికైనా వెనుకాడమని హెచ్చరించారు. అలాగే ఎస్సీ కార్పొరేషన్ 80శాతం నగదును దేవాదాయ శాఖకు చెల్లించిందని మిగిలిన 20శాతం మాత్రమే బకాయి ఉందని ఈ సందర్భంగా తెలిపారు. కొంతమంది స్వార్థపరులు దళితులు సాగు చేసుకున్న భూములపై కన్నేసి వాటిని ఎలాగో దక్కించుకోవాలని చూస్తున్నారనిఆరోపించారు. దళితులకు న్యాయం జరిగేవరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు సుబ్బరాయుడు, బెనర్జీనాథ్, మండల కార్యదర్శి జగిల ఈశ్వరయ్య, కౌన్సిల్ సభ్యులు ఎల్‌వి. రమణ అస్సాం అశోక్, జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు రమణ, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

మందలపల్లిలో జాతర

గుడిబండ : మండల పరిధిలోని మందలపల్లిలో మంగళవారం జాతర నిర్వహించారు. ఈ జాతరకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మద్దనకుంటప్ప. స్థానిక సర్పంచి అశ్వర్థప్ప, మాజీ సర్పంచి సన్నమారప్ప, మాజీ జెడ్పీటీసీ సన్నతిమ్మప్ప, జిబి శివకుమార్‌తో పాటు గ్రామస్తులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

బుక్కపట్నం : సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ తీసుకోవాలని ఎంపిపి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానికఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో మండలాన్ని అభివృద్ధి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఒ శ్రీనివాసులు, జెడ్పీటీసీ శ్రీలత గోవర్ధన్ రెడ్డి, వైస్ ఎంపీపీలు రత్నాకరం పార్వతి, ఆదినారాయణ, అగ్రి అడ్వైజర్ చైర్మన్ రమణారెడ్డి, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పంటకోత ప్రయోగాలు

బత్తలపల్లి : మండలంలో ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన కంది పంటకు సంబందించి పంటకోత ప్రయోగాలను మంగళవారం నిర్వహించారు. మండలంలోని అనంతసాగరం గ్రామంలో రైతు లక్ష్మీదేవికి సంబందించి పొలంలో పంటదిగుబడిని అంచనావేశారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ డాక్టర్ లక్ష్మీనరసింహాశర్మచ విఎస్ లావణ్య లత, ఎఇఒ జగదీష్, ఎఒ ఓబిరెడ్డి, ఎస్బిఐ ఇన్సూరెన్స్ కో ఆర్డినేటర్ రఫీ. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ అభివృద్ధికి నిధులు విడుదల చేయండి

పెనుకొండ : పెనుకొండ అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని పెనుకొండ పర్యాటక పోరాట కమిటీ అధ్యక్షుడు, న్యాయవాది జె.ప్రతాప్ రెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన రాష్ట్ర టూరిజం ముఖ్య కార్యదర్శి రంజిత్ భార్గవ్‌ను మంగళవారం రాష్ట్ర సచివాలయం అమరావతిలో కలసి వినతిపత్రం సమర్పించారు.

దరఖాస్తుల పరిశీలన

ధర్మవరం టౌన్ : జిల్లాలోని ఉపాధ్యాయులు బదిలీల కోసం ఆన్‌లైన్ దరఖాస్తు చేస్తున్న వాటిని ధర్మవరం డివైఇఒ కార్యాలయంలో డివైఇఒ మీనాక్షి ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు మంగళశారం పరిశీలించారు. 30 మండలాలకు చెందిన ఉపాధాయులు చేసుకున్న దరఖాస్తులను ప్రధానోపాధ్యాయులు శివప్రసాద్, వెంకటేశ్వర ప్రసాద్, అరవిందబాబు పరిశీలించారు. బుధవారం కూడా దరఖాస్తుల పరిశీలన ఉంటుందని డివైఇఒ మీనాక్షి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీ సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి మార్షల్ ఆర్ట్స్ పోటీలకు ఉమ్మడి జిల్లా విద్యార్థులు

కదిరి టౌన్ : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్) ఆధ్వర్యంలో ఈ నెల 17,18 తేదీలలో మార్షల్ ఆర్ట్స్ రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 11 ఉమ్మడి జిల్లాల నుండి 225 మంది విద్యార్థులు హాజరై ప్రతిభ కనపర్చారు. అనంతపురం ఉమ్మడి జిల్లా నుంచి 22 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొని 19 మంది విద్యార్థులు ప్రతిభ కనపర్చారు. 10మంది మొదటి స్థానాన్ని, ఐదుగురు రెండవ స్థానాన్ని, నలుగురు మూడవ స్థానాన్ని సాధించారు. ప్రతిభ కనపర్చిన విద్యార్థులనుఉమ్మడి జిల్లాల స్కూల్ గేమ్ ప్రధాన కార్యదర్శులు రవి, అంజన్న, ఎపి పీడీ అసోసియేషన్ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు బయారెడ్డి, కార్యదర్శి లష్కర్ నాయక్, బాబా ఫక్రోద్దీన్ తదితరులు అభినందించారు.

నేడు 'బత్తల' ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

కదిరి టౌన్ : వైఎస్ జగన్మోహన్ రెడ్డి 50వ పుట్టిన రోజు సందర్భంగా వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తల హరిప్రసాద్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు బుధవారం నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు.కదిరి రూరల్ కుమ్మరోళ్లపల్లిలో ఉదయం 10 : 30 గంటలకు బత్తల హరిప్రసాద్ నివాసం ఎదురుగా మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసిపి సిఇసి సభ్యులు పూల శ్రీనివాసుల రెడ్డి, వాల్మీకి స్కూల్ అధినేత, వైసిపి నాయకులు పవన్ కుమార్ రెడ్డి, ఎడిసిసి మాజీ డైరెక్టర్, వైసిపి నాయకులు జగదీశ్వర్ రెడ్డి, వైసిపి లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగాల లోకేశ్వర్ రెడ్డి, తదితరులు హాజరవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి కుటుంబసభ్యులు మున్సిపల్ కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, ఎంపిపిలు, సర్పంచులు, బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రోడ్ల మరమ్మతులు చేపట్టాలి

పెనుకొండ : పట్టణంలో, నారాయణమ్మ కాలనీ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ,మంగాపురం, కొనాపురం వెళ్లే రోడ్డు గుంతల మయంగా మారి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలని జనసేన నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జనసేన పార్టీ మండల అధ్యక్షులు మహేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గ నాయకులు రాజేష్ ఆధ్వర్యంలో నాయకులు రోడ్ల పై గుంతల్లో నిలిచి వున్న వర్షపు నీటిలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు

ప్రజలకు మెరుగైన సేవలందించాలి : కలెక్టర్

ఆసుపత్రిలో రోగులతో మాట్లాడుతున్న కలెక్టర్

అమడగూరు : సచివాలయ సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ బసంత్ కుమార్ ఆదేశించారు. ఈ మేరకు ఆయన మంగళవారం అమడగూరు మండలంలోని కస్సముద్రం, అమడగూరు, గుండువారిపల్లి, తుమ్మల గ్రామ సచివాలయాలను తనిఖీ చేశారు. ఆయా గ్రామాల్లో ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలైన గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్‌భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సచివాలయాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ఆయా సచివాలయాల పరిధిలో ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించేలా చూడాలన్నారు. ఆయా సచివాలయాలకు వస్తున్న సర్వీసులను మరిన్ని పెంచాలని ఆదేశించారు. సచివాలయ ఉద్యోగులు బయోమెట్రిక్ అటెండెన్స్ నమోదు చేయాలన్నారు. ఈ సందర్భంగాకలెక్టర్ ఆయా సచివాలయాల్లో రిజిస్టర్లను తనిఖీ చేశారు. అనంతరం తుమ్మల గ్రామ సచివాలయంలో ఈనెల 24వతేదీన డెలివరీ డేట్ ఇచ్చిన హైరిస్క్ గర్భిణి అరుణతో కలెక్టర్ మాట్లాడారు. అనంతరం మలకవారిపల్లిలోని ఆమె ఇంటికి వెళ్లి పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం చేయించుకోవాలని సూచించారు. హైరిస్క్ గర్భిణులను 2, 3 రోజుల ముందుగానే ఏరియా ఆసుపత్రులకుగానీ, జిజిహెచ్‌కి గానీ రిఫర్ చేసి ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రెడ్డి శేఖర్, ఇఒఆర్‌డి నసీమా, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అపర్ణ, సిహెచ్‌ఒ ఫక్రుద్దీన్, ఎంపిహెచ్ఎస్ సూపర్వైజర్ మేరీ, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ రెడ్డెమ్మ, ఎఎన్ఎం అనిత కుమారి, ఆశాలు శంకరేశ్వరి, మహిత, గంగులమ్మ, సచివాలయ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : ఎట్టి పరిస్థితుల్లోనూ మాతృ మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బసంత్ కుమార్ ఆదేశించారు. మాతృ మరణాల నివారణ వారోత్సవాల సందర్భంగా మంగళవారం సాయంత్రం కదిరి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రిలోని లేబర్ వార్డులో ప్రసవానికి అడ్మిట్ అయిన ఈడిడిలు (ఎక్స్పెక్టెడ్ డేట్ ఆఫ్ డెలివరీస్), హైరిస్క్, సాధారణ కేసుల గురించి జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో నాడు-నేడు కింద చేపట్టిన పునరుద్ధరణ పనులను పరిశీలించారు. ఆతరువాత డయాలసిస్ వార్డును తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ హుస్సేన్, కదిరి డివిజన్ డిప్యూటీ డిఎంహెచ్ఒ ఐనుద్దీన్‌ఖాన్, గైనకాలజిస్ట్ ప్రత్యూష, డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితులకు న్యాయం చేస్తాం

సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

చిలమత్తూరు :చిలమత్తూరు మండలం కోడూరు నుండి శెట్టిపల్లి,చాగలేరు మీదుగా మైదుకూరు వరకు ఏర్పాటు చేయనున్న గ్రీన్ పీల్డ్ హైవేకు భూములు కోల్పోతున్న స్థానిక నిర్వాసిత రైతులతో చాగలేరు సచివాలయం ముందు అధికారులు మంగళవారం గ్రామసభ నిర్వహించారు. తహశీల్దార్ నాగరాజు ఆధ్వర్యంలో పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్ సమక్షంలో గ్రామ సభ నిర్వహించారు. హైవేకు భూములు కోల్పోనున్న రైతులతో సబ్ కలెక్టర్ కార్తీక్ మాట్లాడారు. చాగలేరు పొలానికి 2019 నుండి ఇప్పటి వరకు ఉన్న భూమి విలువను బట్టి ధర నిర్ణయం ఉంటుందని చెప్పారు. గ్రామ సభలో ధర నిర్ణయం జరుగుతుందని రైతులు భావించిన రైతులకు ధర నిర్ణయం కాక పోవడంతో నిరుత్సాహం చెందారు. తమ పొలాలకు పోత్సాహకరంగా ధర ఉండేలా చూడాలని సబ్ కలెక్టర్‌కు విన్నవించారు. ఈ కార్యక్రమం లో వీఆర్‌వో అశ్వర్థనారాయణ, రైతులు పాల్గొన్నారు.

గోరంట్ల :గ్రీన్ ఫీల్డ్ హైవేకు భూములు కోల్పోతున్న మండలంలోని వానవొల్లు, జక్కసముద్రం, బయనకుంటపల్లి నిర్వాసిత రైతులతో గ్రీన్ ఫీల్డ్ హైవేపై రెవెన్యూ డివిజన్ అధికారి భాగ్యరేఖ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు ఈ సందర్భంగా నిర్వాసిత రైతులు మాట్లాడుతూ భూమి కోల్పోయిన రైతుకు ఎకరాకు రూ. 35 లక్షలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రీన్ ఫీల్డ్ హైవే కు అక్కడక్కడ కల్వర్టులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రంగనాయకులు, సర్పంచి శ్రీరాములు, ఉప సర్పంచి బాబు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

కళాశాల అభివృద్ధికి దాతలు ముందుకురావాలి

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని పలువురు వక్తలు కోరారు. కళాశాల ఆవరణంలో దాదాపు రూ.1.50లక్షలు వెచ్చించి విశ్రాంత ఆకాశవాణి ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ నాగసూరి వేణుగోపాల్, వారి తల్లిదండ్రులు నాగసూరి సంజీవయ్య, గౌరమ్మ జ్ఞాపకార్థం నిర్మించిన ఓపెన్ ఆడిటోరియంను డాక్టర్ నాగసూరి వేణుగోపాల్ మంగళవారం ప్రారంభించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రగతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ నాగసూరి వేణుగోపాల్, ప్రముఖ కవి, రచయిత సడ్లపల్లి చిదంబర రెడ్డి తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ తిరుమలమ్మ, విశ్రాంత అధ్యాపకులు నాగరాజు, గణిత ఉపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి, అధ్యాపకులు డాక్టర్ శ్రీధర్, వెంకటేసులు, యశోద, శ్రీలక్ష్మి, భోజప్ప, సరస్వతి, పార్వతి, రవి నాయక్, సుమంగళి, ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ తెలుగు రచయితల మహాసభలకు 'జాబిలి'కి ఆహ్వానం

పెనుకొండ : ఉత్తర అమెరికా తెలుగు రచయితల సంఘం, కృష్ణా జిల్లా రచయితల సంఘం సంయుక్తంగా విజయవాడలో ఈ నెల 23,24 తేదీలలో నిర్వహిస్తున్న 5 వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలకు ప్రముఖ కవి,రచయిత,సామాజిక సేవా కార్య కర్త జాబిలి చాంద్‌బాషాను ఆహ్వానం అందింది. 24 వ తేదీ జరగబోవు పత్రికా ప్రతినిధుల సదస్సుకు ఆత్మీయ అతిథిగా పాల్గొని ప్రసంగించాలని ఈ సభల నిర్వాహక ప్రధాన కార్యదర్శి జి వి పూర్ణచంద్ ఆహ్వానించారని జాబిలి చాంద్‌బాషా తెలిపారు.

జాబిలి చాంద్‌బాషా

విభేదాలు వీడి పార్టీ అభివృద్ధికి పని చేయండి

సమావేశంలో మాట్లాడుతున్న పార్థసారథి

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

విభేదాలు మాని పార్టీ అభివృద్ధికి అందరూ కష్టపడి పని చేయాలని జిల్లా టిడిపి అధ్యక్షులు బికె. పార్థసారథి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప పిలుపునిచ్చారు మంగళవారం పుట్టపర్తి టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. గ్రామ, మండల, నియోజకవర్గ అధ్యక్షులు మండల కన్వీనర్లు, కార్యదర్శులు పార్టీ అనుబంధ సంస్థల నాయకులు కార్యకర్తలకు ఈ సందర్భంగా దిశా నిర్దేశం చేశారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. ఇప్పటికే వైసీపీ ప్రభుత్వంలో దౌర్జన్యాలు అధికమయ్యాయని అధికారంలోకి ఈసారి రాకుంటే తీవ్రంగా నష్టపోతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా పార్టీలో పదవులు పొందిన నాయకులకు పూలమాలలు, శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల కన్వీనర్లు, రాష్ట్ర, జిల్లా నాయకులతో పాటు అంబికా లక్ష్మీనారాయణ, ఎల్ఐసి నరసింహులు, మహమ్మద్ రఫీ, సామకోటి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ మారే ప్రసక్తే లేదు : పల్లె

ప్రాణం ఉన్నంతవరకు టిడిపిలోనే ఉంటానని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు ఆయన మంగళవారం టిడిపి స్థానిక కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. పల్లె మరో పార్టీలోకి మారుతున్నారని వస్తున్న ఊహాగానాలను ఆయన ఖండించారు.కన్నతల్లి లాంటి పార్టీని వీడే ప్రసక్తే లేదన్నారు. తనకు నియోజకవర్గంలో ఉన్న సంబంధాలు చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో తనతో పాటు రాష్ట్రవ్యాప్తంగా టిడిపి గెలుపు ఖాయమన్నారు.

సెమీస్‌కు చేరిన ధర్మవరం జట్టు

ధర్మవరం టౌన్ : శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ అంతర్ కళాశాల క్రికెట్ టోర్నీలో ధర్మవరం శ్రీనివాస డిగ్రీ కళాశాల జట్టు ప్రతిభ కనబరచి సెమీస్‌కు చేరింది. మంగళవారం పీవీకేకే, ధర్మవరం శ్రీనివాస డిగ్రీకళాశాలల జట్లు తలపడగా 60 పరుగుల తేడాతో ధర్మవరం శ్రీనివాస డిగ్రీకళాశాల జట్టు విజయం సాధించింది. జట్టులో అమరేష్ 65, నవీన్ 55, బార్గవ్ 49 పరుగులు సాదించి జట్టు విజయానికి కారకులయ్యారని కళాశాల ప్రిన్సిపల్ మునలిరెడ్డి తెలిపారు. సెమీస్‌లో శ్రీనివాస డిగ్రీకళాశాల. ఎన్ఎస్ ఎన్ డిగ్రీ కళాశాల జట్లు తలపడనున్నట్టు ఆయన తెలిపారు.

ధర్మవరం శ్రీనివాస డిగ్రీ కళాశాల జట్టు

మాదిరి ప్రశ్నాపత్రాలు ఆవిష్కరణ

పెనుకొండ : ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన 10 వ తరగతి మోడల్ టెస్ట్ పేపర్లను స్థానిక సిఐ కార్యాలయంలో సిఐ కరుణాకర్, రిటైర్డ్ ఎస్ఐ అల్లాబకాష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పెనుకొండ, రొద్దం మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల కోసం 100 పుస్తకాలను ఉచితంగా పంపిణి చేయడానికి చేయూతనందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి సుధాకర్, జిల్లా కార్యదర్శి నారాయణ స్వామి, పెనుకొండ మండల ప్రధాన కార్యదర్శి నరేష్, మండల అధ్యక్షులు ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నాపత్రాల విడుదల

ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి,కదిరి
O.S.NO:623/2019.
Between:
1.మాయకుంట్ల శ్రీనివాసులు S/o Late నరసింహులు LR........ Z.P.H.School Kokkantha తనకల్లు మండలము సెల్:9490363163 ...వాది
మరియు
2.B.గోపాల్ నాయక్ S/o Late Chandra naik, Teacher Z.P.H.School Nallamada and P.... Residing at Gajjalavari Palli Tanda, Gandlapenta mandal, Ananthapur Dist.. ...ప్రతివాది
ఇందుమూలముగా ప్రతివాది అయిన నీకు తెలియజేయడం ఏమనగా వాది అయిన యం.శ్రీనివాసులు ప్రాంసరీ బాకీ నిమిత్తము నీపై పై కోర్టు నందు బాకీ వసూలుకై దావా వేసివున్నారు. పై దావా వాయిదా 30-12-2022వ తేదిన నీ హాజరు నిమిత్తము ఉన్నది. ప్రతివాది అయిన నీవు పై కోర్టు నందు ఉదయం 10:30 గంటలకు హాజరు కావలెను. అట్లు హాజరు కాని యెడల నీ పరోక్షమున కోర్టు వారు నిర్ణయము తీసుకొందురు.
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా తేది: 30/12/2022
యస్.శివశంకర్ రెడ్డి
వాదిపరం వకీలు, కదిరి

గ్రామ సచివాలయం ముట్టడి

ప్రజాశక్తి రొద్దం

మండలంలోని కొగిర గ్రామ సచివాలయాన్ని వ్యవసాయ కూలీలు, ప్రభుత్వ భూమి సాగుదారులు మంగళవారం ముట్టడించారు. ఈసందర్భంగా బాధితులు మాట్లాడుతూ 15 రోజుల క్రితం జరిగిన స్పందనలో వ్యవసా కార్మిక సంఘం ఆధ్వర్యంలో కోగిర, శాపురం , కంబాలపల్లికి చెందిన ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటున్న రైతులు తమ సమస్యలపై సబ్‌కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించామన్నారు. 20 సంవత్సరాలుగా ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటున్న తమకు సాగుపట్టాలు ఇవ్వాలని ఈసందర్భంగా సబ్‌కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. స్పందించిన సబ్ కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి న్యాయం చేయాలని తహశీల్దార్, రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారన్నారు. అయితే రెవిన్యూ సిబ్బంది క్షేత్రస్థాయి పరిశీలన చేయకుండా వాస్తవ పరిస్థితులను కప్పి పుచ్చి, భూ పంపిణీ చేపట్టడానికి 666 సర్వే నంబర్ నుండి 669 సర్వే నంబర్ వరకు ఎటువంటి భూమి లేదని ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చారని విమర్శించారు. అధికారుల తీరును నిరసిస్తూ కొగిర గ్రామ సచివాలయాన్ని ముట్టడించినట్లు చెప్పారు. సాగుదారులకు న్యాయం చేయకపోతే వారికి మద్దతుగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం పోరాడుతుందని వ్యవసాయ కార్మికసంఘం జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్రాముడు, సాగుదారులు నరసింహులు, కిష్టప్ప, నారాయణతోపాటు 50 మంది బాధిత రైతులు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

ప్రమాదంలో బాలుడికి తీవ్రగాయాలు

ధర్మవరం టౌన్ : పట్టణ సమీపంలోని కేతిరెడ్డికాలనీలో బాలుడు శివ ప్రమాదవశాత్తు మిద్దెపై నుండి జారిపడి తీవ్రంగా గాయపడ్డాడు. టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాలు... కేతిరెడ్డికాలనీకి చెందిన పోతలయ్య, వెంకటలక్ష్మీ కుమారుడు శివ తన ఇంటిపై మిద్దెపై ఆడుకుంటుండగా ప్రమాదవ శాత్తు జారి కిందికి పడ్డాడు. దీంతో బాలుడి తలకు తీవ్రగాయాలు కావడంతో చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యుల సలహా మేరకు మెరుగైన వైద్యం కోసం అనంతపురం ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

ధర్మవరం టౌన్ : పట్టణంలోని రాంనగర్‌కు చెందిన ఓ వివాహిత ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు... రాంనగర్‌కు చెందిన లిఖిత భర్త విజయ్ కుమార్ ఈనెల 14న రామగిరి మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. భర్త మృతి చెందడంతో తీవ్ర మనస్థాపానికి గురైన లిఖిత మంగళవారం తన ఇంటిలో చీమల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆస్పత్రిలో చికిత్సలు పొందుతోంది. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మైనార్టీ నాయకునిపై దాడి హేయం

గోరంట్ల : పట్టణానికి చెందిన మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి సభ్యుడు సాధిక్‌పై దాడి చేసిన వైసిపి నాయకులపై చర్యలు తీసుకోవాలని మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఫరూక్ సిబ్లి డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి నాయకులు చేస్తున్న ఆగడాలను ప్రశ్నించిన సాదిక్‌పై దాడి చేయడం అన్యాయమన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలన జరుగుతోందని దీనిని ప్రశ్నిస్తే దాడులు చేస్తున్నారని విమర్శించారు. అనంతరం సిఐ సుబ్బరాయుడుకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో హక్కుల పరిరక్షణ సమితి ఉపాధ్యక్షులు మౌలానా అహ్మద్ హుసేన్, సెక్రటరీ సాగీర్ అహ్మద్ జిలాన్, గోరంట్ల మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి సభ్యులు ఆసిఫ్, ఫిరోజ్, ఆరిఫ్, బాబ్జాన్, ముబారక్, టిడిపి యూత్ నాయకులు పాల్గొన్నారు.

వృద్ధుడి అదృశ్యం

ధర్మవరం టౌన్ : పట్టణంలోని గూడెషెమి కొట్టాలకు చెందిన షేక్ బాషా (68) అనే వృద్ధుడు అదృశ్యమైనట్లు వృద్ధుడి భార్య హైదర్ టూటౌన్ పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేసింది. షేక్‌బాషా శనివారం ఇంటినుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదన్నారు. దీంతో ఆది, సోమవారాల్లో తన బంధువులు, తెలిసిన వారి ఇళ్ల వద్ద ఆరాతీశామని,ఫలితం లేకపోవడంతో మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశామని చెప్పారు.

క్వారీ లీజుపై గ్రామసభ

అగళి : మండలంలోని హెచ్ డి హళ్ళి పంచాయతీలో కె వై టి కొత్త క్వారీ లీజు విషయంపై సబ్‌కలెక్టర్ కార్తీక్ ఆధ్వర్యంలో గ్రామసభను మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజల నుంచి అభ్యంతరాలను, అనుమతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ శాఖ అధికారి సిఎంరెడ్డి, తహశీల్దార్ జిలానీతో పాటు ఇతర అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో క్షీణిస్తున్న శాంతి భద్రతలు : టిడిపి

పుట్టపర్తి రూరల్ : వైసిపి పాలనలో రాష్ట్రంలో శాంతి భద్రతలు రోజు రోజుకు క్షీణించిపోతున్నాయని వాటిని కాపాడాలని తెలుగుదేశం పార్టీ నాయకులు జిల్లా ఎస్పీ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ రామకృష్ణ ప్రసాద్‌కు వినతిపత్రం ద్వారా విన్నవించారు. మంగళవారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు పార్థసారథి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, నాయకులు అంబికా లక్ష్మీనారాయణ తదతరులు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రామకృష్ణప్రసాద్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సామకోటి ఆదినారాయణ, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఇంధన పరిరక్షణ అందరి బాధ్యత

హిందూపురం : ఇంధన పరిరక్షణ అందరి బాధ్యత అని విద్యుత్ శాఖ డిఇఇ భూపతి పేర్కొన్నారు. జాతీయ ఇంధన సంరక్షణ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం పట్టణంలో గృహ, వాణిజ్య సంస్థలు, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల్లో ఇంధన పొదుపు చిట్కాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది ర్యాలీ నిర్వహించారు..

శాంతికి చిహ్నం క్రిస్మస్ : కలెక్టర్ , ఎస్పీ

పుట్టపర్తి అర్బన్ : శాంతికి, సంతోషానికి, ఐక్యమత్యానికి చిహ్నంగా క్రిస్మస్ పండుగ నిలుస్తుందనికలెక్టర్ బసంత్ కుమార్, ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేటర్ లోని స్పందన గ్రీవెన్స్ హాల్లో మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి, క్రిస్టియన్ మైనార్టీ అధికారి మధుసూదన్ రెడ్డి, పాస్టర్లు మల్లెల రమేష్, ఫిలిప్, చెన్నారెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గరుడ వాహనంపై మణికంఠస్వామి

ఓబుళదేవరచెరువు : మండల కేంద్ర సమీపంలో ఎం.కొత్తపల్లి బండపై ఉన్న ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న నవరాత్రుల బ్రహ్మోత్సవాల్లో భాగంగా మణికంఠస్వామి మంగళవారం గరుడవాహనంపై దర్శనమిచ్చారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు తెలిపారు.

గ్రంథాలయం తనిఖీ

ధర్మవరం టౌన్ : ధర్మవరం శాఖ గ్రంథాలయాన్ని ఆ శాఖ జిల్లా కార్యదర్శి రమ మంగళవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా గ్రంథాలయంలో రికార్డులను పరిశీలించారు. పాఠకులు ఎంత మంది సభ్యత్వాన్ని తీసుకున్నారు, ఎన్ని పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి అని గ్రంథాలయ అధికారిణి అంజలి సౌభాగ్యవతిని అడిగితెలుకున్నారు. గ్రంథాలయంలో సభ్యత్వాలను మరింత పెం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రమణనాయక్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్యశిబిరానికి అనూహ్య స్పందన

పెనుకొండ : పట్టణంలోని నామ రామయ్య కళ్యాణ మండపంలో పెనుకొండ పట్టణానికి చెందిన ఏకే సి ఎఫ్ అనే స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఎంఎ ఫయాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో బెంగళూరులోని శంకర కంటి ఆసుపత్రి నేతృత్వంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా 166 మంది కంటి చికిత్స చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో నిసార్ అహ్మద్, రఫీక్, హుబేదుల్లా, షాహిద్ మోజంబిల్, శంకర కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వినియోగదారులకు అవగాహన అవసరం

బత్తలపల్లి : ఎలాంటి మోసాలకు గురికాకుండా వినియోగదారులు ప్రతి విషయంలోనూ అవగాహనతో ఉండాలని తహశీల్దార్ యుగేశ్వరిదేవి అన్నారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినియోగదారుల హక్కులకు ఎవ్వరూ భంగం కలిగించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల డీలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పప్పుశనగ పంటలో పొలంబడి

పెనుకొండ : మండలం లోని ఆడదాకులపల్లికి చెందిన నాగార్జున రెడ్డి అనే రైతుకు చెందిన పప్పు శనగ పంటలో పొలంబడి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. పప్పు శనగ పంట యాజమాన్య పద్ధతులు, పర్యావరణ పరిసరాల విశ్లేషణ, పురుగుమందుల యాజమాన్యం, మిత్ర, శత్రు పురుగుల వల్ల కలిగే కష్టనష్టాల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఒ సురేంద్రనాయక్, రైతు భరోసా సిబ్బంది కుమార్ రాజా, రైతులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై నిర్లక్ష్యం తగదు

ధర్మవరం టౌన్ : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించే విషయంలో కేంద్రప్రభుత్వం తన నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆసంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో మంగళవారం ర్యాలీ చేపట్టారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బూదెప్ప, రామాంజినేయులు, కోటప్ప, రామాంజనేయులు, ప్రభుదాస్, తినరసింహప్రసాద్, బాబన్న పాల్గొన్నారు.

వైసిపితోనే రాష్ట్రాభివృద్ధి

కదిరిలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ

కదిరి టౌన్ : సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రం శరవేగంగా దూసుకెళ్తోందని ఎమ్మెల్యే సిద్ధారెడ్డి పేర్కొన్నారు. ఈనెల 21 ముఖ్యమంత్రి జన్మదిన పురస్కరించుకొని మూడు రోజులపాటు జరుగు సంబరాలలో భాగంగా పట్టణంలోని ఎర్రగుంటపల్లి జగనన్న లేఅవుట్‌లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జన్మదినోత్సవం సందర్భంగా ప్రతి నియోజకవర్గంలో సోమవారం నుండి సంబరాలు మొదలయ్యాయన్నారు. ప్రజలకు మరింత మేలు చేసే విధంగా మంచి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. అనంతరం జగనన్న కాలనీలో నిర్మాణంలో ఉన్న గృహాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజీమున్నీసా సాదిక్, కమిషనర్ శ్రీహరిబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ రమేష్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు రాజశేఖర్ రెడ్డి, గంగాదేవి శంకర్, కౌన్సిలర్లు రంగారెడ్డి, ఇస్మాయిల్, ప్రణీత్ రెడ్డి, మురళి, మహమ్మద్, ఆవుల స్వామి, ఖాసీం, ఎంఎన్ ఫయాజ్, రాంప్రసాద్, ఓం ప్రకాష్, నౌసాద్, ఇలాహి, జిలాన్, దాదా పీర్, ఎస్ కే వలి, షాను, నూరుల్లా, నాసిర్, బొబ్బిలి రవి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు నాగమల్లు, ఎంపీపీలు రాము, అమర్నాథ్ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు ఆంజనేయులు, టెంపుల్ చైర్మన్ గోపాలకృష్ణ, డైరెక్టర్లు గోపాల్ రెడ్డి, గంగాధర, అశ్వర్ధనారాయణ, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ : ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని పట్టణంలోని అటవీ శాఖ కార్యాలయం ఎదురుగా, సెంట్రల్ స్కూల్ ఆవరణంలో స్థానిక ఎమ్మెల్యే శంకరనారాయణ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫరూక్, ఎంపీపీ గీతా రామ్మోహన్ రెడ్డి , జెడ్పీటీసీ గుట్టూరు శ్రీరాములు, అటవీ శాఖ అధికారులతో పాటు ఎంపీడీవో శివశంకరప్ప, మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : చెట్లో జీవకోటికి ప్రాణధారమని చెట్లను పెంచుకొని పర్యావరణాన్ని కాపాడుకుందాంమని ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకుని మంగళవారం పురపాలక సంఘ పరిధిలోని 13వ వార్డు ఆటోనగర్ నుంచి భగీరథ సర్కిల్ వరకు మొక్కలు నాటారు. అనంతరం 32వ వార్డులోని శ్రీవెంకటేశ్వర వృద్ధాశ్రమంలో వృద్ధులకు బెడ్‌షీట్లు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ డిఎన్ ఇంద్రజ, వైస్ చైర్మన్ జబివుల్లా, మున్సిపల్‌కమిషనర్ డాక్టర్ వెంకటేశ్వరరావు, కౌన్సిలర్లు సునీత వెంకటేష్ రెడ్డి, మారుతీరెడ్డి, రహమత్‌బీ తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం : ప్రజల భాగస్వామ్యంతోనే పచ్చదనాన్ని పెంపొందించడం సాధ్యమవుతుందని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. సిఎం జగన్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా మంగళవారం నగరంలోని లెక్చరర్స్ కాలనీలో నూతన పార్కును ప్రారంభించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్ పుట్టిన రోజు వేడుకలను సామాజిక సేవా కార్యక్రమాలతో పెద్దఎత్తున చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా లెక్చరర్స్ కాలనీలో పార్కును అభివృద్ధి చేసి పచ్చదనం పెంపొందిస్తున్నామన్నారు. ఇక్కడ త్వరలోనే మహిళల కోసం ప్రత్యేక పార్కును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నగర పాలక సంస్థ పరిధిలోని 50 డివిజన్లలోనూ మొక్కలు నాటి వాటిని సంరక్షించేలా చర్యలు చేపడతామన్నారు. కాగా బుధవారం నగరంలోని కెఎస్‌ఆర్ కళాశాలలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేయర్ వసీం, కమిషనర్ భాగ్యలక్ష్మి, అహుడా ఛైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, డిప్యూటీ మేయర్లు వాసంతిసాహిత్య, కోగటం విజయభాస్కర్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ లాలూ, ఎఫ్‌ఆర్‌ఒ డేవిడ్, ఎఫ్‌ఎస్‌ఓలు దామోదర్‌రెడ్డి, దీపా, పలువురు కార్పొరేటర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఉరవకొండ : జీవకోటికి ప్రాణధారమైన చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడుకుందామని నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి పిలుపునిచ్చారు. సిఎం జగన్ పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని ఎస్‌కె ఉన్నత పాఠశాల మైదానంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ పుట్టిన రోజు వేడుక పార్టీ నేతలకే కాదని, ప్రజలందరికీ పర్వదినం అన్నారు. అందుకే మూడురోజుల ముందు నుంచే వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం జగనన్న క్రీడా సంబరాలను ప్రారంభించారు. క్రీడలు శరీర దఢత్వంతోపాటు మానసిక ఉల్లాసం, ఆరోగ్యాన్ని పెంచుతాయన్నారు. జగన్ సిఎం అయ్యాక ఏ ఒక్క పేద విద్యార్థి చదువులతో పాటు క్రీడలకూ దూరం కాకూడదనే ఉన్నత లక్ష్యంతో అనేక సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చందా చంద్రమ్మ, జెడ్పిటిసి ఏసీ పార్వతమ్మ, వైస్ ఎంపిపి నరసింహులు, సర్పంచి లలిత, ఉప సర్పంచి వన్నప్ప, యూపీఎస్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ హరనాథ్, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ గోవిందు, జిల్లా అధికార ప్రతినిధి వీరన్న, ఆమిద్యాల, ఉరవకొండ పీఏసీఎస్ ఛైర్మన్లు తేజోనాథ్, వడ్ల షేక్షావలి, కో అప్షన్ సభ్యుడు పామిడి సలీం, ఎంపిటిసిలు ఈడిగ ప్రసాద్, ఎంఇఒ ఈశ్వరయ్య, హైస్కూల్ కమిటీ ఛైర్మన్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

శింగనమల : సిఎం జగన్ జన్మదినోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి మొక్కలు నాటారు. అనంతరం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొక్కల పెంపకం వల్ల పర్యావరణానికి మేలు చేసినవారం అవుతామన్నారు. మనిషికి గాలి లేకపోతే జీవించలేడన్నారు. అలాంటి ఆక్సిజన్‌ని చెట్లు అందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో ప్రెసిడెంట్ బొమ్మన శ్రీరామిరెడ్డి, ఎంపిపి యోగేశ్వరి, వైసిపి మండల కన్వీనర్ పట్నం నగేష్, ఎంపిడిఒ నిర్మలాకుమారి, సర్పంచి నాగ మునెమ్మ, వైస్‌ఎంపిపి విజయ వెలుగు ఎపిఎం నారాయణస్వామి, డాక్టర్ శివశంకర్‌రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, బంగారు అలీబాషా, భాస్కర్‌రెడ్డి, నాగరాజు, ఆటో నాగ, లక్ష్మీనరసయ్య, డీలర్ నాగార్జున, డి.లలిత కళ్యాణి, సీసీ సరస్వతి, మట్లగొంది శివమ్మ, వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బెలుగుప్ప : మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడటం మనందరి బాధ్యత అని ఎంపిటిసిల సంఘం జిల్లా అధ్యక్షుడు, ఎంపిపి పెద్దన్న పిలుపునిచ్చారు. సిఎం జగన్ జన్మదిన వేడుకల్లో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం, గుండ్లపల్లి కేజీబీవీ పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రాఘవేంద్ర, మండల విద్యాధికారి మల్లారెడ్డి, కేజీబీవీ పాఠశాల ఎస్‌ఒ మంజుల, హౌసింగ్ ఎఇ శివారెడ్డి, ఇఒఆర్‌డి మురళీకృష్ణ, జెడ్పిటిసి భర్త త్రిలోక్నాథ్‌రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ శ్రీనివాసులు, సింగిల్ విండో అధ్యక్షులు శివలింగప్ప, సర్పంచు శాలిబాయి భర్త గంగ్యానాయక్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయం

అమరాపురం : ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి పేర్కొన్నారు. మండల పరిధిలోని హేమావతిలో సర్పంచి తిప్పేస్వామి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన ప్రజాసంక్షేమ పథకాల అమలు తీరు గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో నాయకులు నళిని రంగేగౌడ్, వీరక్యాతప్ప, గగన తనువీర్ గౌడ్‌తో పాటు వైసిపి నాయకులు, కార్యకర్తలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

హిందూపురం : పురపాలక సంఘంలోని 34వ వార్డులోని మేళాపురంలో మంగళవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇక్బాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్‌ఛైర్మన్లు జబివుల్లా, బలరామిరెడ్డి, కౌన్సిలర్లు నాగమణి, వైసిపి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని నిరసన

కదిరిలో నిరసన వ్యక్తం చేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు

ధర్మవరం టౌన్ : పెండింగ్లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఆర్టీసీ డిపో ఎదుట కార్మికులు ఎర్రబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సత్యసాయి జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నాగార్జునరెడ్డి మాట్లాడుతూ మూడు నెలలుగా ఆర్టీసీ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న ఒటిలు, అలవెన్సు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. డిసెంబరు నెల నుండి ప్రతినెలా వేతనంతో పాటు ఒటి, ఇతర అలవెన్సు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపో నాయకులు శ్రీరాములు, జిపిరెడ్డి, ట్రాఫిక్ ఇన్‌ఛార్జి పెద్దక్క. నాయకులు మల్లికార్జున, నరసింహులు, బీ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్రకమిటి పిలుపు మేరకు మంగళవారం కదిరి డిపోవద్ద ఆర్టీసీ కార్మికులు ఎర్రబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నబి రసూల్, ఆర్‌ఎస్ రెడ్డి, హరి ప్రసాద్, పిఇ ఖాన్, పిఎస్ ఖాన్, ఎం.రవి, అనిల్ సింహ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

అరాచకపాలనకు చరమగీతం

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల

తాడిమర్రి : రాష్ట్రంలో అరాచక పాలనకు చరమగీతం పాడుదామమని టిడిపి నాయకులు పిలుపునిచ్చారు. మండలంలో మంగళవారం టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా నాయకులు ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ కూచి రాము, నాయకులు హర్షవర్ధన్ గుప్త, రామానాయుడు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మడకశిర : మండలంలో మంగళవారం టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొలుత వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇంటింటికి తిరిగి వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై ప్రజలు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మీనారాయణ,కోట్ల రంగయ్య గౌడ్, నాగరాజు, శ్రీరామప్ప, సోమశేఖర్, మాజీ ఎంపీటీసీ నరసింహప్ప, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : వైసీపీ పాలన చూసి ఇదేంఖర్మ మన రాష్ట్రానికి అంటూ ప్రజలు విసిగిపోయారని మండల టీడీపీ నాయకులు అన్నారు. మండలంలోని తిప్పేపల్లి గ్రామంలో మంగళవారం ఇదేం ఖర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధానకార్యదర్శి విజయసారథి, తెలుగుయువత విజయ్ చౌదరి, జంగంనరసింహులు, తిప్పేపల్లి వెంకటరాముడు, ముచ్చురామిక్రిష్ణ, కేశగాళ్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

హిందూపురం : నియోజక వర్గ వ్యాప్తంగా ఉన్నా నాయకులు, కార్యకర్తలు అందరు కలిసి వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కష్టపడి పని చేద్దామని నియోజకవర్గ పరిశీలకులు రెడ్డిశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రశాంత్‌నగర్‌లోని ఎమ్మెల్సీ ఇక్బాల్ నివాసంలో నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల ఏర్పాట్ల గురించి ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతు వచ్చే ఎన్నికల్లో హిందూపురంలో చరిత్రను తిరగ రాసి, వైసిపి జెండాను ఎగరవేద్దామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్ చైర్మన్లు జబివుల్లా, బలరామిరెడ్డి, సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.